ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఇన్‌స్పెక్టర్ నాగదుర్గా ప్రసాద్

గౌలిపురా: ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు ఉత్సవాల నిర్వాహకులు సహకరించాలని మొఘల్‌పురా ఇన్‌స్పెక్టర్ పి.నాగదుర్గా ప్రసాద్ అన్నారు. శనివారం రాత్రి గంగపుత్ర సంఘంలో మండపాల నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్త, సూచనలతో తయారు చేసిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండపాల వద్ద నిర్వాహకులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద ఒక బకెట్ ఇసుక, ఒక బకెట్ నీళ్లు ఎల్లప్పుడు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహేష్‌కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షల వెల్లువ



సుల్తాన్‌బజార్: టీపీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్ గౌడ్‌కు భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గోషామహల్ నియోజకవర్గం అధికార ప్రతినిధి శ్రీకాంత్ యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో బలోపేతం అయ్యిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఇద్దరి కాంబినేషన్‌లో ఇండియాలోనే తెలంగాణ టాప్


మహేష్‌కుమార్‌గౌడ్‌ను సత్కరిస్తున్న మెట్టు సాయికుమార్

అబిడ్స్: సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ల కాంబినేషన్‌లో ఇండియాలోనే తెలంగాణ టాప్‌గా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన మహేష్‌కుమార్ గౌడ్‌ను ఆయన ఘనంగా సత్కారం చేశారు. అనంతరం సాయికుమార్ మాట్లాడుతూ..తొమిది నెలల సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా, ఆనందంగా జీవితం గడుపుతున్నారన్నారు. ముదిరాజ్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే బీసీలకు న్యాయం


మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న కృష్ణ

గోల్కొండ: కాంగ్రెస్ హయాంలోనే బీసీలకు న్యాయం జరిగిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం కార్వాన్ కాంగ్రెస్ నాయకుడు కురాకుల కృష్ణ ఆయనను కలిసి సన్మానించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తాము మోసపోయామని తెలంగాణ ప్రజలు గుర్తించారని, అందువల్లే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కాంగ్రెస్ గెలుపులో బీసీల పాత్ర ఎంతగానో ఉందని ఆయన పేర్కొన్నారు.

కొత్వాల్‌ను కలిసిన మజ్లిస్ నాయకుడు



చార్మినార్: వినాయక ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన బందోబస్తు చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ సీ.వీ. ఆనంద్‌ను కోరినట్లు మజ్లిస్ పార్టీ ఓబీసీ సెల్ కన్వీనర్ దీపేష్ రాజ్ వర్మ తెలిపారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఆయనను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు. 3వ రోజు నుంచి ఆయా ప్రాంతాల్లో నిమజ్జనోత్సవ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని..ఇందుకు అవసరమైన పోలీస్ బందోబస్తు కొనసాగించాలని సీపీని కోరామన్నారు.

భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు



చార్మినార్: టీఎస్ బసవ కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నాగనాథ్ మాశెట్టి కుటుంబ సభ్యులు ఆదివారం సాయంత్రం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయం ట్రస్ట్ శశికళ ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.

డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి స్మారక పురస్కారాలు ప్రదానం


పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు

సుల్తాన్‌బజార్: యువ భారతి, యువభారతి ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి 94వ జయంతి సభ ఆదివారం సుల్తాన్ బజార్‌లోని శ్రీకృష్ణ దేవారాయ భాషా నిలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఇరివెంటి కృష్ణమూర్తి స్మారక పురస్కారం ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ సారస్వత పరిషత్ ప్రాశ్చ్య కళాశాల ఆచార్యులు డాక్టర్ దుర్గెంపూడి చంద్రశేఖర్‌రరెడ్డి హాజరై ఇరివెంటి కృష్ణమూర్తి స్మారక పురస్కారాన్ని డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణకు ప్రదానం చేశారు. డాక్టర్ తిరుమల శ్రీనివాసచార్యులు, స్వరాజ్య లక్ష్మి ధర్మనిధి పురస్కారాన్ని డాక్టర్ జయరాములుకు ప్రదానం చేశారు. యువ భారతి ఆత్మీయ పురస్కారాలను ఎంఎస్ఆర్ ఆంజనేయ శర్మ, ఎస్‌వి.ప్రభాకర్‌రావులకు ప్రదానం చేశారు. అనంతరం డాక్టర్ ఎస్.నారాయణరెడ్డి రచించిన భక్తి కవుల, తత్వ కవులు–సామాజిక భూమిక అనే గ్రంథాన్ని ఆవిష్కరించారు. వంగపల్లి విశ్వనాథం, ఫణీంద్ర, డాక్టర్ బి.జయరాములు, సంస్థ ఉపాధ్యక్షులు నాగేశ్వర్‌రావు, కార్యదర్శి వెంకట్‌రావు, కోశాధికారి రవీంద్ర, అశ్వినీ కుమార్ పాల్గొన్నారు.


కట్టెలమండి బీజేపీ కార్యాలయంలో..


బల్వీర్ భక్త సమాజ్ ఆధ్వర్యంలో..


చుడిబజార్‌లో..



గోల్కొండ రిసాల బజార్‌లో..

జై బోలో గణేష్ మహరాజ్‌కీ..

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఆదివారం వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణనాథుడికి ఇష్టమైన కుడుములు, పిండితో చేసిన పాయసాన్ని నైవేద్యంగా భక్తులు సమర్పించారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు గణపతి మండపాల వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. జై బోలో గణేష్ మహరాజ్‌కీ అనే భక్తి నినాదాలతో బస్తీలు, కాలనీలు మార్మోగుతున్నాయి.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


సన్‌సిటీలో..


ఆర్‌కే ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏకోఫ్రెండ్లీ గణేశుడు


షేక్‌పేట్ మారుతీనగర్‌లో..


వేడుకల్లో హైకోర్టు న్యాయవాది అమరేందర్ రెడ్డి


టోలిచౌకీలో..


పూజల్లో జనగామ మధుసూదన్ గౌడ్ కుటుంబ సభ్యులు



పురానాపూల్ కార్వాన్ ఏవీఎస్‌లో..


పటేల్‌నగర్‌లో..


భారత నవయుగ సమాజం ఆధ్వర్యంలో..


పూలబండ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద..


కేఎస్‌నగర్‌లో .. మంతటి నర్సింహ


ఇమాంపురా ఎన్‌బీఎస్‌లో.. మదిర సత్యనారాయణ


ముక్కెరబస్తీలో..


మంగళ్‌హాట్ ఇంద్రానగర్‌లో..


గౌలిపురా మార్కెట్‌లో..


శ్రీ ఓంకార్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ..


సంతోష్‌నగర్‌లో..


భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యాలయంలో..


జంగంమెట్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నగర్ బస్తీలో..


వీరభద్ర విహార్‌లో..


వేడుకల్లో వెంకటేష్, సతీష్ కుమార్, సర్వేష్


తాళ్లగడ్డ భగవాన్‌దాస్ బాడలో..

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి


పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేస్తేనే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. ఆదివారం ఆయన టోలిచౌకీ, గోల్కొండ, లంగర్‌హౌస్, నానల్‌నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా ప్రాంతాల్లో వరద నీటిని తొలగించేందుకు జరుగుతున్న పనులను పరిశీలించారు. మరోవైపు ఎండిలైన్స్, టోలిచౌకీ–టూంబ్స్ రోడ్డు, లంగర్‌హౌస్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న వరద నీటి పైప్‌లైన్‌ల పనులు వెంటనే పూర్తి చేయకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని ఆయన అన్నారు. మజ్లిస్ నాయకులు హారూన్‌ఫరాన్, బల్దియా ఏఈ ఉదయ్‌కుమార్ తదితరులున్నారు.

శుభాకాంక్షలు



గౌలిపురా: మహేశ్‌కుమార్‌గౌడ్‌కు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా అరుదైన గౌరవం దక్కిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కె.వెంకటేశ్ అన్నారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్‌గౌడ్‌కు వెంకటేశ్ అభినందలు, శుభాకాంక్షలు తెలిపారు. వెంకటేశ్ మాట్లాడుతూ..భవిష్యత్‌లో కూడా పార్టీకి అంకితభావంతో పని చేసిన కార్యకర్తలను ఇదే తరహాలోనే గుర్తించి పదవుల్లో పెద్దపీట వేయాలని వెంకటేశ్ కోరారు.

సందేశాత్మక సీరియళ్లు రావాలి



ఉప్పల శ్రీనివాస్‌గుప్తాను సన్మానిస్తున్న ఎంపీ కడియం కావ్య

గన్‌ఫౌండ్రీ: సమాజంలో మంచిని పెంచేలా టీవీ సీరియల్స్ రావాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య, పర్యాటక శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో విక్రమ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో టీవీ, మీడియా–2024 అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..టీవీ, మీడియా ప్రతినిధులకు అవార్డులను ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సమాజంలో టీవీ సీరియళ్ల స్వభావం ఎంతగానో ఉంటుందని దానిని దృష్టిలో పెట్టుకొని సీరియల్స్‌ను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీవీ నటులు రవి, జాకి, హరిత, సంస్థ నిర్వాహకులు విక్రమ్, శ్రీవాణి, పలువురు టీవీ నటీనటులు పాల్గొన్నారు.

వరద బాధిత మేరుకులస్తులను ఆదుకోవాలి


మంత్రి పొన్నం ప్రభాకర్‌తో సమావేశమైన పోల్కం శ్రీనివాస్

గన్‌ఫౌండ్రీ: వరద బాధిత మేరుకులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని టీపీసీసీ కాంగ్రెస్ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రెటరి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మేరు సంఘం చైర్మన్ పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి మెమోరాండం అందజేశారు. అనంతరం పోల్కం శ్రీనివాస్ మాట్లాడుతూ..ఖమ్మంతో పాటు పలు ప్రాంతాల్లో వేలాది మంది మేరు కులస్తులు వరదలకు రోడ్డుపాలయ్యారన్నారు. వారందరికి కుట్టుమిషన్లతో పాటు ప్రతి ఇంటికి రూ.50 వేల చొప్పున ఇవ్వాలని పేర్కొన్నారు.

సన్మానం



అఫ్జల్‌గంజ్: టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మిత్రకృష్ణ, రాష్ట్ర కురుమ యువజన సంఘం అధ్యక్షుడు తూంకుంట అరుణ్‌కుమార్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. నర్సింగ్‌రావు, నవీన్ ముదిరాజ్, ధన్‌రాజ్ యాదవ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

బైక్‌ల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు

గోల్కొండ: జల్సాల కోసం బైక్‌ల చోరీకి పాల్పడుతున్న ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. గంధంగూడ సన్‌సిటీకి చెందిన ఎం.విఠలయ్య గత నెల 17న తన యాక్టివను రాందేవ్‌గూడ రోడ్డులోని గోల్కొండ ఆర్టిలరీ సెంటర్ పార్కింగ్ ఏరియాలో పార్కు చేశారు. మరునాడు ఉదయం వచ్చి చూసే సరికి యాక్టివా కనిపించలేదు. 18న విఠలయ్య గోల్కొండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆదివారం అనుమానాస్పందంగా బైక్‌పై తిరుగుతున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకోని విచారించారు. ఇద్దరు యువకులలో ఒకరు మల్లేపల్లికి చెందిన వారు కాగా రెండో యువకుడు టోలిచౌకీ కులీకుతుబ్‌షాహీనగర్‌కు చెందిన వాడిగా గుర్తించారు. ఇద్దరు కూడా విద్యార్థులే అని మైనర్లలని తెలింది. వారి వద్ద నుంచి రెండు యాక్టివ వాహనాలు, ఒక కేడీఎం క్యూక్, ఒక పల్సర్, ఒక అవెంజర్ వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని జువైనల్ జస్టిస్ బోర్డు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. గోల్కొండ ఇన్‌స్పెక్టర్ సైదులు, డీఐ రాజేందర్‌కుమార్, డీఎస్సై రఫీ, ఎస్సై వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9010221230
9010463222
9553955684